RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

బుధవారం 25 సెప్టెంబర్ 2024

quicktodaynews.com



# అక్రమ నిర్మాణాలను కూల్చివేయండి

### సాయి ఐశ్వర్య కాలనీ సర్వే నెం1 సీలింగ్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

### రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసినా బేఖాతరు

### ప్లాట్ నెంబర్ 1357, 1358 నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి



**మేడిపల్లి, సెప్టెంబర్ 24 (క్విక్ టుడే న్యూస్) :** ఓవైపు అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుండగా మరోవైపు అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సాలార్జంగ్ కంచె సర్వేనెంబర్ 1 సీలింగ్ భూమి లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణదారులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసిన వారి ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ పట్టపగలే యదేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారని మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మిట్టి నర్సయ్య గౌడ్ డిప్యూటీ తహసిల్దారుకు ఫిర్యాదు చేశారు. సీలింగ్ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, సీలింగ్ కు హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

